## 16

# "తల్లిచాటు బిడ్డ" అయిన రాజు

## యూదా రాజైన అహజ్యా

## (2 రాజులు 8:24-29; 9:21-28)

అహజ్యా యూదాకు ఆరవ రాజు[1]; అతడు సుమారు క్రీ.పూ. 841లో కేవలం ఒక సంవత్సరం మాత్రమే పరిపాలించాడు.[2] అతడు యెహోరామునకు బ్రతికియున్న చివరి కుమారుడు.[3] రెండవ దినవృత్తాంతములు, యెహోరాము మరణించిన తరువాత "యెరూషలేము కాపురస్తులు ... అహజ్యాను ... రాజును చేసిరి" (2 దినవృత్తాంతములు 22:1) అని మనకు చెబుతుంది,[4] మరియు 2 రాజులు అతని పరిపాలనను క్రింది విధంగా వివరిస్తుంది:

> యెహోరాము తన పితురులతో కూడ నిద్రించి ... అతని కుమారుడైన అహజ్యా అతనికి మారుగా రాజాయెను.
>
> అహాబు కమారుడును ఇశ్రాయేలు రాజునైన యెహోరాము ఏలుబడిలో పండ్రెండవ సంవత్సరమందు యూదా రాజైన యెహోరాము కుమారుడైన అహజ్యా ఏలనారంభించెను. అహజ్యా ఏలనారంభించినప్పుడు ఇరువది రెండేండ్లవాడై యుండి యెరూషలేములో ఒక సంవత్సరము ఏలెను. అతని తల్లి పేరు అతల్యా; ఈమె ఇశ్రాయేలు రాజైన ఒమ్రీ కుమార్తె. అతడు అహాబు కుటుంబీకుల ప్రవర్తనను అనుసరించుచు, వారి వలెనే యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను; అతడు అహాబు ఇంటివారికి అల్లుడు (2 రాజులు 8:24-27).

2 దినవృత్తాంతములు 22:3-5లో ఈ రాజును గూర్చి అధికంగా చెప్పబడిన సంగతొకటుంది: "*దుర్మార్గముగా ప్రవర్తించుటకు అతని తల్లి అతనికి నేర్పుచూ వచ్చెను.* గనుక అతడును అహాబు సంతతి వారి మార్గములందు నడిచెను" (నొక్కి చెప్పింది నాది).

యెహూ ఉత్తర మరియు దక్షిణ రాజ్యాలలో రెండింటిలో నుండి బయలు వాదాన్ని తుడిచి పెట్టుటకు చూచినప్పుడు అహజ్యా యెహూ చేత చంపబడ్డాడు. ఇశ్రాయేలు రాజు అతడు అహాబు నుండి రాజవంశీకులందరిని నాశనం చేయవలసి ఉంది. అహజ్యా యెహోరాముతో (అతని మామ మరియు ఇశ్రాయేలు రాజు) సిరియనులకు వ్యతిరేకంగా యుద్ధములో కలిసాడు. యుద్ధంలో యెహోరాము గాయపడి తన గాయములు మాన్పుకొనుటకు యెజ్రెయేలులోని తన ఇంటికి ప్రయాణమై పోయాడు. అహజ్యా అతనిని దర్శించటానికి అక్కడికివెళ్లాడు; అతనక్కడుండగా, యెహూ ఆ ఇద్దరు రాజులపై బడ్డాడు. రెండవ రాజులు మనకు, అహజ్యా యెహూ మనుష్యుల చేత గాయపడి "మెగిద్దోకు పారిపోయి అచ్చట మరణమాయెను" (2 రాజులు 9:27) అని చెబుతుంది. రెండవ దినవృత్తాంతములు, యెహూ సైనికులు అతనిని "సమరయలో దాగుకొనుట" చూచి "అతనిని యెహూ యొద్దకు తీసుకొని వస్తే," "అతను చంపబడ్డాడు" (2 దినవృత్తాంతములు 22:9) అని మరికొంత సమాచారాన్ని

జత చేస్తుంది. "అహజ్యా నాశనం దేవుని నుండి కలిగినదని" (2 దినవృత్తాంతములు 22:7) కూడ మనము చెప్పబడ్డాము. దేవుని పగను నెరవేర్చుట యెహూ ప్రారంభించినప్పుడు, అహజ్యా యెహోరాముతో ఉండునట్లు, దేవుడే అలాంటి పరిస్థితులు కల్పించాడు. అహజ్యా తన పితరులతో కూడ యెరూషలేములో పాతిపెట్టబడ్డాడు (2 రాజులు 9:28) ఎందుకంటే, అతడు నీతిగల రాజైన యెహోషాపాతు నుండి వచ్చాడు (2 దినవృత్తాంతములు 22:9). ("9వ శతాబ్దపు ఇశ్రాయేలు మరియు యూదా రాజు కుటింబికుల తరువాత వచ్చిన రాజులు మరియు అంతర్వివాహాలు" అను చార్టును చూడు.)

అహజ్యా పరిపాలనను గూర్చి 2 రాజుల గ్రంథకర్త చెబుతూ ఇలా సంక్షేపించాడు; "అహాబు కుటింబికుల ప్రవర్తనను అనుసరించుచు, వారివలెనే యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను" (8:27). ఎందుకు? అతడు "అహబు కుటుంబికుల" సంబంధి కాబట్టి. అతని తల్లి, బయలును భక్తితో ఆరాధించు అహాబు యెజెబెలుల కుమార్తెయైన అతల్యా! మరొ రకంగా ఈ రాజు "తల్లి చాటు బిడ్డ"! అతడు సొంతగా ఆలోచించుటకు బదులు, తన తల్లి ఏమి నమ్మిందో దానినే నమ్మాడు. అతడు ఆమె మాదిరిని సలహాను అనుసరించి, ఒకవేళ ఆమె ఏమి చేయమని చెబితే ఖచ్చితంగా అదే చేస్తుండే వాడు కావచ్చును! తత్ఫలితంగా, అతడు దేవుని చేత శపింపబడి, ఒక సంవత్సరం పాలించిన తరువాత రాజకీయ హత్యకావింపబడ్డాడు.

## మన కొరకు పాఠాలు

**నీ తలిదండ్రులు దేవుని కొరకు జీవించక పోయినా, నీవు జీవించు!**

ఈనాడు అనేకులు ఎదుర్కునే సమస్యనే అహజ్యా ఎదుర్కొన్నాడు. దేవునికి భయపడునట్లు అతని తలిదండ్రులు అతనిని పెంచలేదు. తన రాజ్యపు చెరుపునకు, తన సొంత ఆత్మ నాశనమునకు అతడు తన తలిదండ్రుల అడుగుజాడలను అనుసరించాడు. మన చుట్టూ అనేకులు ఇలాంటి సమస్య కలిగి ఉంటారు. ఎందుకంటే దేవుని మార్గాన్ని గూర్చి బోధింపని వారి తలిదండ్రుల మాదిరిని వారనుసరించుచున్నారు కాబట్టి, వారు సొంత ఆత్మలను కోల్పోయే ప్రమాదములో ఉన్నారు.

భక్తిగల తలిదండ్రులు లేని వారికి, తప్పించుకోలేని అలాంటి గతే పడుతుందా? జవాబు "కాదు!" మానవులు, వారు పెంచబడుతున్న స్థితి కంటే మంచి స్థితిని సంపాదించు నిర్ణయాలు తీసుకొనుటకు, వారి పరిసరాలను మించి ఎదుగ గల సామర్థ్యం కలిగి ఉన్నారు. ఉదాహరణకు, హిజ్కియా, యెషయా అధిక నీతిగల ఇద్దరు యూదా రాజులకు చెడ్డ తండ్రులు ఉన్నారు. ఆసా అను ఒక యూదా రాజు, తన అవ్వయైన మయకా అసహ్యమైన యొక దాని చేయించి, "దేవతాస్తంభమొకటి నిలుపగా ... పట్టపు దేవి కాకుండ ఆమెను తొలగించెను" (1 రాజులు 15:13). కాబట్టి, అవిశ్వాసులైన తలిదండ్రుల చేత పెంచబడిన కొందరు, విశ్వాసులై, విశ్వాసపూరిత క్రైస్తవ జీవితం జీవించుట సాధ్యమే.

## సూచనలు

[1]మరొక అహజ్యా ఇశ్రాయేలులో పరిపాలించాడు. [2]2 రాజులు 8:25 అహాబు కుమారుడైన యెహోరాము ఏలుబడిలో "పండ్రెండవ సంవత్సరమున" అహజ్యా యూదా రాజాయెను అని చెబుతుంది, కాని 2 రాజులు 9:29 యెహోరాము పరిపాలనలో "పండ్రెండవ సంవత్సరమున" అతడు రాజాయెను అని చెబుతుంది. రాజు పాలన యొక్క సంవత్సరమును రూపించుటకు ఈ బేధమునకు వివిధ మర్గాలు ఆరోపించబడ్డాయి – అతడు సింహాసనాన్ని అధిష్టించిన సంవత్సరానికి లెక్క కలసినా లేకపోయినా సరే. (Gleason L. Archer, *Encyclopedia of Bible Difficulties* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1982], 206.) [3]2 దినవృత్తాంతములు 21:17 "యెహోయహాజు" యెహోరామునకు కనిష్ఠకుమారుడని పిలుస్తుంది; 2 దినవృత్తాంతమలు 22:2, 6 అతనిని "అహజ్యా" అని, KJV 22:6లో "అజర్యా" అని పిలుస్తున్నాయి. ఈ మూడు పేరులు ఒకే వ్యక్తిని సూచిస్తున్నాయి. [4]ఈ సమాచారం కలపుట వలన, యెహోరాము తరువాత రాజుగా ఎవరు వచ్చారు అనే సూచన కచ్చితంగా లేదు. యెహోరాము ఇతర కుమారులందరూ మణించటంవలన, అహజ్యాకు ప్రత్యామ్నాయం, తరువాత అధికారాన్ని చెజిక్కించుకొన్న అతని తల్లి అతల్యా.